www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 9 జులై 2025
5
చిత్తూరు



కార్మిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నేడు జిల్లాలో కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున కదం తొక్కి తమ నిరసన గళాన్ని మోడీకి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు ఉద్యోగ ఫెడరేషన్లు 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జిల్లాలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమన్నారు. స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని తెలిపారు. జిల్లాలోఅన్ని కేంద్రాల్లోనూ ప్రదర్శనలు, మానవవహారాలు చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రేపు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

తల్లి పేరుతో మొక్క నాటడం ఈ ఏడాది ప్రత్యేకం : కలెక్టర్



అధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్
విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0ను భావించి ఎంఈఓలు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలతో, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీసర్‌లతో మంగళవారం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 10న జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించబడుతుందని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, పోలీస్ శాఖ నుండి ఒక అధికారి, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఒక్కొక్క పాఠశాలలో కార్యక్రమానికి హాజరుకావాలని, స్పెషల్ ఆఫీసర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. శాసనసభ్యులు, మండలి సభ్యులకు కార్యక్రమ వివరాలను ముందుగా సమాచారం అందించాలని, ప్రజాప్రతినిధులు పాల్గొననున్న పాఠశాల వివరాలను ఎంపిడిఓలకు, తహశీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు, ఎంఈఓలు ముందుగా సమాచారం అందించాలన్నారు. కొన్ని పాఠశాలలలో పూర్వపు విద్యార్థులు, దాతలు కూడా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్న పాఠశాలకు పరిమిత సంఖ్యలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమ నిర్వహణపై ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ వారికి ముందుగా తెలియజేయడం జరిగిందని, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశం ద్వారా మాదకద్రవ్యాలు వినియోగం అరికట్టడం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా వలన అనర్థాలు, ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని దాదాపు 2వేల పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 35,000 మంది విద్యానభ్యసిస్తున్న సుమారు 3లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనేలా అవగాహన కల్పించే సదవకాశంగా ఈ కార్యక్రమాన్ని చూడాలన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుందన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి..

- నేడు సార్వత్రిక సమ్మె
- సక్సెస్‌కు సన్నాహాలు

ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు.

ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యం ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యం చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు.

48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్‌అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిభింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ దేశంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ వారికి ఊడిగం చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దారుణం. బ్రిటిష్ కాలం నుండి ఉన్న చట్టాలను కూడా రద్దు చేయడం దుర్మార్గం. దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్కీం వర్కర్లకు గ్రాడ్యుటీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ దేశభక్తులను చెప్పుకుంటూ కార్మికుల మధ్య చిచ్చు పెడుతూ దేశద్రోహులుగా ఉంటున్న మతోన్మాద బిజెపి విధానాలను వ్యతిరేకించడానికి ఇప్పటికే గతంలో 18 సమ్మెలు జరిగాయని ఆ సమ్మెలకు ఈ సమ్మెకు ప్రత్యేకత ఉందని దేశ భవిష్యత్తు కోసం జరిగే సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం సంఘమిత్ర లాంటి స్కీం వర్కర్లు జిల్లాలో జరిగే ప్రదర్శనలో మానవహారాల్లో పాల్గొన్న జయప్రదం చేయాలని కోరారు.


కలెక్టరేట్ ఎదుట తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్న అంగన్వాడీలు (ఫైల్ ఫొటో)

జగన్ పర్యటన... జర జాగ్రత్త..! : ఎస్‌పి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం మార్కెట్ యార్డు రైతులతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని, ఇందకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కొత్తపల్లి సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారని అక్కడ 30 మందికి అనుమతి ఇచ్చామని, మార్కెట్ యార్డ్‌కు 500 మందికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ఇవి కాకుండా ప్రజాప్రతినిధులు జనసమీకరణ చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు వచ్చిన సమాచారాల మేరకు 370మందికి నోటీసులు జారీ చేశామని ప్రజలు ఎవరు ఈ కార్యక్రమానికి రావలసిన పనిలేదని ఇది రైతులకు మాత్రమే కార్యక్రమం అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేసి ప్రజలను జన సమీకరణ చేపడితే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డీఎస్పీ డేగ ప్రభాకర్, సీఐ కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

వైసిపి అభిమానులు పోలీసులకు సహకరించాలి: డీఎస్పీ పార్థసారధి

కుప్పం రూరల్: కుప్పం నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోలీసులకు సహకరించాలంటూ డిఎస్పి పార్థసారథి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారని, ఈ కార్యక్రమ ప్రాంగణంలో స్థలాభంగం కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కావున కుప్పం నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జగన్ పర్యటనకు వెళ్లకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసుల ఉత్తర్వులను కాదని హాజరైనా, అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ.250 కోట్ల పెట్టుబడితో 5 ప్లాంట్లు

బయోఎనర్జీ ప్లాంట్ పిపిటి ద్వారా తిలకించిన కలెక్టర్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: నందరాపు బయోఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తమ వినూత్నమైన బయోసీఎన్జీ ప్రాజెక్టు ప్రణాళికను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తిలకించారు. జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం పిపిటి ద్వారా నందరాపు బయోఎనర్జీ ప్లాంట్ ప్రతినిధులు వివరించారు. జిల్లా కలెక్టర్ ఈ ప్రాజెక్టు దూరదృష్టిని, పర్యావరణ సుస్థిరత గ్రామీణ ఆర్థిక ప్రగతిపై కేంద్రీకృతమైన దృక్పథాన్ని ప్రశంసించారు. భూకేటాయింపు, చట్టపరమైన అనుమతులు, మౌలిక వసతుల పరంగా సహకారం అందించమని సంస్థ కోరిందని జిల్లాను పునర్వినియోగ ఇంధన అగ్రి-టెక్ వినూత్న కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నందరపు బయోఎనర్జీ సంస్థ ఈ ప్రణాళికతో తొలి అడుగు వేసిందన్నారు. మొత్తం 5 ప్లాంట్లతో పాటు రూ.250 కోట్ల పెట్టుబడి ఉందని సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా ప్రణాళికలో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో బయోసీఎన్జీ ప్లాంట్ల సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని కోట్ల పెట్టుబడి చేయనున్నట్టు వివరించారు. నందరాపు బయోఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రారంభించిన 10 టన్నుల రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న బయోసీఎన్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును రెండు దశలుగా ఒక్కో దశలో 5 టిపిడి చొప్పున మొత్తం రూ.50కోట్ల పెట్టుబడితో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానం, భారత ప్రభుత్వ సాటా పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, మామిడి ప్రాసెసింగ్ ఉప ఉత్పత్తులు, చెరకు పిప్పి వంటి వ్యవసాయ, పారిశ్రామిక వ్యర్థాలను పరిశుభ్ర, పునర్వినియోగ ఇంధనంగా మార్చే లక్ష్యంతో ఈ ప్లాంట్ రూపొందించబడిందని, దీని ద్వారా 200 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 1000 మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతతో 500 ఎకరాల్లో గడ్డి సాగు చేపట్టే ప్రతిపాదన, రైతులకు ఎకరాకు సగటున 25 శాతం అధిక ఆదాయం అందించడంతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడేందుకు దోహదపడుతుందని అలాగే, రైతు యంత్రాంగ సంబంధిత సహాయక పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందనున్నాయన్నారు.



సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తాం : ఎమ్మెల్యే



ప్రజాశక్తి- పలమనేరు రూరల్: గంగవరం మండలంలోని కూర్మాయి పంచాయతీ ముడివారిపల్లిలో మంగళవారం సూపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సదర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీతో అందించిన డ్రోన్‌ను ప్రారంభించారు. డ్రోన్ పనితీరును పరిశీలించి దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. 10 లీటర్ల కెపాసిటీతో ఎకరాకు పది నిమిషాలలో రసాయనాలను, పురుగు మందులను ఈ డ్రోన్ పిచికారి చేయగలదని అధికారులు తెలియజేశారు. దీంతో కూలీల ఖర్చు, శ్రమ తగ్గడమే గాక రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలను త్వరలో చేపట్టనున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ ఇన్బు నాథన్, ఎంపీడీవో భాస్కర్, ఏవో సంధ్యారాణి, డ్రాగో డోన్స్ నిర్వాహకులు మురళి, మరియు మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు, పెద్దబ్బ, అమర్నాథ్‌రెడ్డి, వెంకట మునిరెడ్డి, స్వతంత్ర బాబు, రాంచంద్ర, గిరి, శీనురెడ్డి పాల్గొన్నారు.



కుప్పం రూరల్: కుప్పం నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో కొత్తపేట పరిధిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. 13వ వార్డు పార్టీ అధ్యక్షుడు లోకేష్, ఎన్‌కె.మణి, మోహన్, కృష్ణంరాజు, భరత్, వరదరాజులు పాల్గొన్నారు.

సోమల: ఎన్నికల సమయంలో కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని పొందుతూ ఉండడాన్ని ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామం పొలిమేర్ల నుండి నాయకులు స్వాగతం పలుకుతూ బాణాసంచా కాలుస్తూ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గజమాలతో ఆయనను సత్కరించారు. మహిళా సంఘాలకు మంత్రి వస్తున్నాడన్న సమాచారం ఇవ్వడంతో పేటూరు, బోనమంద, అన్నెమ్మగారిపల్లి, ఆవులపల్లి ప్రాంతాల నుండి మహిళలు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చారు. అయితే మంత్రి రాకపోవడంతో చల్లా బాబుకు అర్జీలు ఇచ్చారు. మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉమాపతి నాయుడు, వేణు నాయుడు, హరిప్రసాద్, శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

చల్లా బాబు పర్యటనలో అపశృతి

టపాకాయల నిప్పురవ్వలు పడి గడ్డివామి దగ్ధం

సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా బాబు పర్యటనలో గ్రామ పొలిమేర్లలో పార్టీ నాయకులు కార్యకర్తలు, బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో టపాకాయల నుండి ఎగసిపడిన నిప్పురవ్వలు రోడ్డు పక్కనే ఉన్న గడ్డివాముపై పడటంతో ఒకసారి మంటల్లో చిక్కుకుంది. నీరు పోసి మంటలను ఆర్పే ప్రయత్నం ఎవరు చేయకపోవడం కనీసం అగ్నిమాపక కేంద్రానికి కూడా సమాచారం ఇవ్వకపోవడంతో పర్యటన ముగించుకొని చల్లాబాబు తిరిగి వెళ్లేంతవరకు గడ్డివామి దగ్ధం అవుతూనే ఉండడం కనిపించింది.


దగ్ధం అవుతున్న గడ్డివామి

పంచాయతీ పురోగతి సూచిక 2.0పై శిక్షణ



గుడిపల్లిలో..

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, నూతన పరిపాలన విధానం, ఆరోగ్యం తదితర అంశాలపై పంచాయతీ పురోగతి సూచిక 2.0 ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో నారాయణ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు కార్యక్రమంలో పాల్గొనగా రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ పొంది వచ్చిన పొదలకుంటపల్లి పంచాయతీ కార్యదర్శి నవాజ్ పిఏఐ 2.0 అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈఓఆర్డి లక్ష్మీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, ఏపీవో చౌకత్ ఆలీ, పశు వైద్యాధికారిని చందన ప్రియ పాల్గొన్నారు.

కార్వేటినగరం: గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై వెలుగు కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని అధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకొని పనిచేసినప్పుడే మండల అభివృద్ధికి సాధ్యమవుతుందని అన్నారు. పంచాయతీలు అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ ఈవో నాగారత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లిలో..

గుడిపల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు, వైద్యసిబ్బందికి గ్రామపంచాయతీలు వివిధ రంగాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు పంచాయతీ పురోగతి సూచిక2.0 నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

బైరెడ్డిపల్లి: గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని శాఖల మధ్య సమన్వయం చేసుకొని పనిచేసినపుడే అభివృద్ధి సూచికలను సాధించటం సాధ్యమవుతుందని అన్నారు. పరిపాలనాధికారి ఆనందబాబు, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లోకనాధం, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటసాయి, వ్యవసాయ అధికారి గీతా కుమారి, రిసోర్స్ పర్సన్‌లు ప్రభుదాస్, సురేష్ బాబుల పాల్గొన్నారు.


కార్వేటినగరంలో..

ఘనంగా వైఎస్ఆర్ జయంతి

ప్రజాశక్తి - తవణంపల్లి: మండలంలో ఎగువ తడకర మత్యం క్రాస్ కూడలిలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ హరి రెడ్డి, ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ గీతా హరికృష్ణ రెడ్డి, జెడ్పిటిసి మధు భారతి, రవి రెడ్డి, సంయుక్త కార్యదర్శి గాంధీ బాబు, కిషోర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దూర్వాసులు రెడ్డి, శేతురాం, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: సోమల బస్టాండ్ కూడలిలో వైఎస్ఆర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు గంగాధర రాయల్, ఎంపీపీ ఈశ్వరయ్య ఎంపిటిసి ప్రభాకర్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఆమాస మోహన్, నాగేశ్వరరావు, వరదం వెంకటరమణ, బిసి నాయకుడు రమణ పాల్గొన్నారు.

సోమల: సదుంలో నిర్వహించిన వైయస్ఆర్ జయంతి వేడుకల్లో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సోమశేఖర రెడ్డి, ప్రకాష్, సర్పంచ్ ఉషారాణి, పలువురు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

వి కోట : వైసిపి మండల అధ్యక్షుడు యువరాజ్ ఆధ్వర్యంలో వైసిపి జయంతిని నిర్వహించి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు, వైస్ ఎంపీపీలు తమీంఖాన్, లక్ష్మణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం 49 కొత్తపల్లి మిట్ట వాణిజ్య కూడలిలో స్థానిక సర్పంచ్ డివి డిల్లెయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, జిడి నెల్లూరు ఇన్‌చార్జి కృపా లక్ష్మి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మణి విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఆ పార్టీ మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవలం పేట, మొరవ, వెదురుకుప్పం, పాత గుంట ల కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్వేటినగరం: వైసిపి మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి చందురాజు, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మాజీ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి, పాల్గొన్నారు. ప్రైవేట్ బస్టాండ్ ప్రయాణ సేవారత్ అధ్యక్షుడు సజ్జాద్ బాషా, పుంగనూరు కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ బాష ఆధ్వర్యంలో నిర్వహించారు.


జిడి నెల్లూరులో రక్తదానం చేస్తున్న నాయకులు

గంగాధరనెల్లూరు: మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, జిడి నెల్లూరు ఇన్‌ఛార్జి కృపా లక్ష్మి, మంగళ వారం గంగా ధర నెల్లూ రు లో వైసిపి నాయ కులు, యువజన విభాగం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. 76 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి , మాజీ స డి స ఎం ఎస్ చైర్మన్ వేల్మూరు బాబురెడ్డి, వైసిపి నాయకులు గుణశేఖర్ రెడ్డి, ముని రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లిలో వైసిపి రాష్ట్రకార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి నిర్వహిం చారు. జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షులు బైరెడ్డిపల్లి మండలం ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరులో మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, వైయస్ఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం: మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. అన్నదానం చేశారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయా నంద రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి ని నిర్వహించారు. మొదలియార్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్ఞాన జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదానంచేశారు.

కుప్పం రూరల్: కుప్పం పట్టణ పరిధిలో వైఎస్ఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్ మంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆర్జె గోపి, నియోజక వర్గ ఇన్చార్జ్ భరత్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతిని నిర్వహించారు.

పలమనేరు: మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు వైసిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


పులిచర్ల కల్లూరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

క్రైం న్యూస్

బాలుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు జైలు శిక్ష

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : మద్యేశ్ క్రైం రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు కోర్టు మంగళవారం 18 నెలలు, బాలుని తాతను గాయపరిచినందుకు మరో మూడు నెలల జైలు శిక్ష విధించింది. చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో ఆగస్టు 30వ తేదీ సంతపేట కరుమారియమ్మ గుడి వద్ద చోటుచేసుకున్న ప్రమాదంలో నాలుగు సంవత్సరాల బాలుడు సాయి దర్శన్ మృతి చెందాడు. దానిపై చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐచర్ వాహనం నడుపుతూ బాలుడి మృతికి కారకుడైన తంబురుకు చెందిన భరత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం మూడో అదనపు కోర్టు న్యాయమూర్తి కుమారి శిరీష 18 నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. బాలుడు తాత బలరామయ్య గాయపడి నందుకు సెక్షన్ 337 పై మరో మూడు నెలలు జైలు శిక్ష విధించారని ట్రాఫిక్ సిఐ నిత్యాబాబు తెలిపారు.

టిడిపి పంచాయతీ అధ్యక్షుడిగా పాపన్న


పాపన్న

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం సోడిగాని పల్లి టిడిపి అధ్యక్షునిగా పాపన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ కార్యాలయం మంగళవారం పేర్కొంది. ఈ సందర్భంగా పాపన్న మాట్లాడుతూ ఎంతో నమ్మకంగా తనకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పంచాయతీ నాయకులకు , కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

తప్పుడు కేసులు అన్యాయం: వైసిపి



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి కృపాలక్ష్మిపై తప్పుడు కేసు నమోదు చేయడం మంచిది కాదని సీనియర్ బిసి నాయకులు చిట్టిబాబు మొదలి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృపాలక్ష్మి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి గ్రూపుల్లో పోస్టులు పెట్టిందని ప్రచారం చేసి తప్పుడు కేసులు పోలీస్ స్టేషన్లలో చేయడం మంచిది కాదన్నారు.


కత్తి సాము చేస్తున్న గ్రామస్తులు

ముగిసిన రేణుక ఎల్లమ్మ కొలుపు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఎస్ నడింపల్లిలో మూడు రోజులపాటు నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కొలుపు ఉత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. గ్రామానికి చెందిన జి ఎల్ మోహన్ కుమార్ జిఎల్ శ్రీదేవి(జిల్లా జడ్జి) దంపతుల కుమార్తె జిఎల్ ఐంకార ఆధ్వర్యంలో నిర్వహించిన కొలుపు ఉత్సవాలలో నంద్యాల ఎల్లమ్మ తల్లి, జమదగ్ని మహాముని, చెన్న మల్లయ్య తాత, మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, గంగ స్నానాలు నిర్వహించి పుష్ప పల్లకిలో ఊరేగించి సిద్ధ పూజలు చేసి కొలుపు ఉత్సవాలు నిర్వహించారు. కొలుపు ఉత్సవాలను తిలకించడానికి సోమల మండలం నుండే కాక ఇతర మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


వైసిపి అభిమాని జన్మదినం సందర్భంగా కేక్ తినిపిస్తున్న నాయకులు

ఘనంగా వైసిపి అభిమాని జన్మదినం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం : మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి స్థానిక వైసిపి నాయకుడు ముని చంద్రన్, థెరిస్సా తనయుడు కొత్తపల్లి సంజయ్ పుట్టినరోజు, వైయస్సార్ జయంతి ఒక్కటే కావడంతో రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం కలతూరు నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి కృపాలక్ష్మిలు సంజయ్ పుట్టినరోజు వేడుకలకు హాజరై ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంజయ్‌కి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డివి డిల్లెయ్య, గురువారెడ్డి విజయబాబు యేసురత్నం , టీచర్ దొరస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్, గోవింద రెడ్డి సుధాకర్ పాల్గొన్నారు.


ఐరాలలో పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్

గ్రామ పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-ఐరాల: గ్రామ పరిశుభ్రతతోనే ఆరోగ్యం వస్తుందని సర్పంచ్ డి స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్యామల పేర్కొన్నారు. నాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ పై సర్పంచ్ డి స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో కలిసి గ్రామాలలో రోడ్లపై ,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని, పేడ దిబ్బలను జనావాసాలకు దూరంగా వేసుకోవాలని, రోజువారీ వ్యర్థాలను తడి చెత్త,పొడి చెత్తగా వేరు చేసి పంచాయతీ వాహనాలు వచ్చినప్పుడు ఇవ్వాలని సూచించారు. దీని ద్వారా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి మళ్లీ దాన్ని రైతులకు అమ్మి చెత్త నుంచి సంపద సృష్టించడానికి వీలు అవు తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, నాగరాజులు నాయుడు, విశ్వేశ్వర నాయుడు, గోపాల్ శెట్టి, గోవింద నాయుడు , శంకర్ శెట్టి, గుర్రప్ప నాయుడు, పరంధామనాయుడు, సురేంద్ర నాయుడు, బాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8.39కోట్లతో 547 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని తద్వారా 1604 మందికి ఉపాధి లభించడం జరిగిందన్నారు. రూ.3494 కోట్లతో 13 పెద్ద, మాధ్యమ, రూ.117 కోట్లతో 38 సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లైతే సుమారు 15 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు సింగల్ డెస్క్ విధానంలో 532 దరఖాస్తులు అందగా అందులో 520 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తారని దరఖాస్తులను సత్వరమే పరిశీలించి మంజూరు చేయాలని బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పిఎంజిఈపై విస్తృతంగా అవగాహన చేపట్టాలని ఆదేశించారు

ఇరికిపెంటలో 104 వైద్య సేవలు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట గ్రామంలోని సబ్ సెంటర్‌లో గ్రామస్తులకు 104 వైద్య సేవలను వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు బివి, షుగర్, ఇతర వ్యాధులను రక్త పరీక్షల ద్వారా పరిశీలించి అవసరమైన వారికి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ప్రస్తుత మామిడి కాయల సీజన్ వర్షాలు కురుస్తున్న సందర్భంగా దోమలు, ఈగలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని వీటి నివారణ కోసం ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ సాయంత్రం వేళల్లో ఇంటిలో వేపాకు పొగ వేయడం దోమతెరలు వాడడం చేయాలని దీనివల్ల దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమరనాథ్ , ఎంపీహెచ్ ఈఓ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా సాంస్కృతిక కార్యవర్గ సభ్యులుగా శేషాద్రి



ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శిగా శేషాద్రి ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్త పల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన దామర గుంట శేషాద్రిని నియమించినట్లు వైసిపి అధిష్టానం మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనకు జిల్లా వైసిపి సాంస్కృతిక కార్యవర్గ సభ్యులుగా అవకాశం రావడానికి కృషి చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం సి విజయా నందరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి జిల్లా , నియోజకవర్గ , మండల నాయకులు, పార్టీ నాయకుకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అభివృద్ధికి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు శాయశక్తులా పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని మీడియాకు తెలిపారు.

కృపాలక్ష్మిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత పోస్టు పెట్టారంటూ వైసీపీ జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్ చార్జి కృపాలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు కోరారు. మంగళవారం జనసైనికులు వెదురుకుప్పం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జనసేన వ్యవస్థాపకులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృపా లక్ష్మి అనుచితమైన వ్యాఖ్యలు చేశారు. వాటిని గ్రూపులో పోస్ట్ చేశారని దీనిపై చర్యలు తీసుకోవాలని వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం జనసేన సీనియర్ నాయకుడు యతీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన వెంట జనసేన నాయకులు ఉన్నారు.


పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న జనసేన నాయకులు


మాట్లాడుతున్న అధికారులు

పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి- విజయపురం : పంచాయతీ పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమం మండల కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాజేంద్రన్ మాట్లాడుతూ పల్లెల్లో 9 థీమ్స్‌ని అమలు చేసిన అంశాలను (పంచాయతీ పురోగతి సూచిక) వెబ్ సైట్లో నమోదు చేయాలని సూచించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంది. ఈ సంవత్సరంలో ఆయా గ్రామాల్లో ఎన్ని అంగన్‌వాడీలు ఉన్నాయి? అందులో ఎంతమంది పిల్లలు ఉన్నారు? వారికి పోషకాహారం అందుతుందా? లేదా? పోషకాహారం లోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు? అదే విధంగా ఆరోగ్య కేంద్రం ఉందా? లేదా? పాఠశాలలు ఉన్నాయా? అందులో వసతులు, పిల్లల సంఖ్య తదితర అంశాల వారీగా పంచాయతీ కార్యదర్శి నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామానికి సమగ్ర స్వరూపం సైతం అందులు పొందుపరచాలని, అదే విధంగా యువత, జనాభా, రేషన్ దుకాణాలు, తదితర వివరాలను అప్ లోడ్ చేస్తార్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేకంగా లాగిన్‌ను ప్రభుత్వం కల్పించిందన్నారు. అందులో అంశాల వారీగా ఉంటుంది. అంశాలను ఆన్లైన్ చేసి సంబంధిత డిపార్ట్మెంట్లకు పంపిస్తారు. అయితే, వీటి ఆధారంగానే కేంద్రం 'నేషనల్ బెస్ట్ పంచాయతీ'ల అవార్డులను ప్రకటిస్తుంది. అంశాల వారీగా మార్కులు కూడా కేటాయిస్తారన్నారు. ఎంపికైన ప్రతి గ్రామానికి నిధులు అందిస్తారని తొమ్మిది థీమ్స్ ఆధారంగా పంచాయతీల పనితీరును మదింపు చేయనున్నారు. వీటి ఆధారంగానే పంచాయతీలకు గ్రేడ్లు కేటాయిస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రన్, ఆర్డబ్ల్యూస్ ఏఇ గిరీష్, ఏపీవో కవిత అంగన్వాడి సిడిపిఓ ఇంద్రప్రియదర్శిని, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ, శంకరమ్మ, పంచాయతీ కార్యదర్శి సురేంద్రకుమార్, ప్రభుకుమార్, మోహన్ కుమార్, సంపూర్ణ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వసుధ ప్రియకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని వసుధ ప్రియకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వంలో "ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సిసిఇ ఇన్ ప్రైమరీ స్కూల్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ రిలేషన్ టు టీచర్'స్ అవేర్నెస్, ఆటిట్యూడ్ అండ్ స్ట్రెస్" అనే అంశం పై పరిశోధన సమర్పించినందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించిందని వర్సిటీ డీన్ ఆఫ్ ఎక్సమినేషన్స్ తెలిపారు.

ఆలయానికి రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి నిత్యాన్నదాన పథకానికి ద్రాక్షారామానికి చెందిన సీతామహాలక్ష్మి దంపతులు మంగళవారం రూ 50 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ అధికారులకు అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించారు.

పేదింట వికసించిన విద్యా కుసుమం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ప్రజాశక్తి రిపోర్టర్ బొర్రా వేణు కుమార్తె, బొర్రా హారిక బిఎస్సీ నర్సింగ్ ఫైనల్ ఇయర్ డిస్టింక్షన్‌లో పాసయ్యింది. హారిక తిరుపతి లోని బాలాజీ నర్సింగ్ కాలేజీలో చదువుతూ మొదటి నుండి కూడా జిల్లా లెవల్లో పాస్ అవుతూ చివరి సంవత్సరం కూడా డిస్టింక్షన్ రావడంతో అందరూ హారికను అభినందించారు. హారిక మొదటి నుండి గవర్నమెంట్ స్కూల్లో చదువుతూ గవర్నమెంట్ హాస్టల్లోనే ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చిందని గురువులు సంతోషం వ్యక్తం చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఐ

ప్రజాశక్తి -పలమనేరు: పోలీసు నిబంధనల ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పలమనేరు సిఐ నరసింహా రాజు హెచ్చ రించారు. మంగళ వారం సాయంత్రం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ బుధవారం బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు మామిడికాయల రైతులను పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ వస్తున్న సందర్భంగా ఎస్పి ఆదేశాల మేరకు 500 మందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో ఏ ఒక్క వైసీపీ నాయకుడు కానీ, పలమనేరు నుండి జన సమీకరణను చేయకూడదని ఆదేశించారు. ఈ క్రమంలో మండలంలోని పలువురు వైసిపి నాయకులను అదుపులోకి తీసుకొని నోటీసులు ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి జన సమీకరణకు పాల్పడితే సంబంధిత నాయకులకు అరెస్టులు తప్పవని హెచ్చరించారు. నోటీసులు అందుకున్న వారిలో పవిత్ర మురళీకృష్ణ, మండి సుధా, ఎస్ కే ఎస్ జాఫర్, హేమంత్ కుమార్ రెడ్డి, చెంగారెడ్డి, బాలాజీ నాయుడు ,నరేష్ , రాజారెడ్డి పాల్గొన్నారు.


నాయకులకు నోటీసులు అందిస్తున్న పోలీసులు

ఇడుపులపాయలో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డీజే అనిల్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి బి జవేంద్ర గౌడ్ తనయుడు, ప్రస్తుత రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రెటరీ డిజె అనిల్ వైసిపి ఆహ్వానం మేరకు ఇడుపుల పాయకు తరలివెళ్లారు.


ఇడుపుల పాయకు చేరుకున్న వైసిపి నాయకుడు డిజె అనిల్

వైసిపి జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా పితౌకిర్ ఖాన్

ప్రజాశక్తి -కార్వేటినగరం : కార్వేటినగరం మండలానికి చెందిన పి తౌకిర్ ఖాన్ వైసిపి చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులు కావడంపై పలువురు ముస్లిం నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామికి, జిడి నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి, ఎంపీపీ లతాబాలాజీ, సర్పంచ్ ధనుంజయవర్మ, పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఈవి చందురాజు, రఫీకి కృతజ్ఞతలు తెలిపారు. తౌకిర్ ఖాన్ మాట్లాడుతూ మాట్లాడు తూ తనను ఆదరించిన మండల వైసిపి నాయ కులకు, కార్యకర్తలకు ధన్యవా దాలు తెలిపారు. 2029 లో జరిగే ఎన్నికలల్లో వైసీపీ విజయానికి కృషి చేస్తానని, మైనారిటీ నాయకులు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కల పెంపకం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో ఉపాధి హామీ ద్వారా విరివిగా పండ్ల మొక్కల పెంపకం చేపడుతున్నట్లు ఈఓఆర్డీ శారదాదేవి అన్నారు. మంగళవారం వీరప్పల్లిలో ఉపాధి హామీ ద్వారా మంజూరైన కొబ్బరి మొక్కలు స్థానిక సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పల్లె పండగ స్ఫూర్తితో పండ్ల తోటలు పెంపకానికి రైతులకు చేయూతనందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలో మొత్తం 62 మంది రైతులకు సంబందించి 108 ఎకరాల్లో వివిధ పళ్ళ మొక్కలు మంజూరయ్యాయిని అందులో ఈ రోజు 34 మంది రైతుల పొలాల్లో 57 ఎకరాల్లో మొక్కలు నాటారని,మిగిలిన వారు కూడా ఈ నెలకారుకు పూర్తి చెయ్యాలని కోరారు ఈ ఓ ఆర్ డి సరదాదేవి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురుగేషన్,జె.ఈ సుబ్రహ్మణ్యం,సత్యనారాయణ,జయచంద్ర, ఫీల్డ్ అసి స్టెంట్ జయప్రద,భార్గవి,నాయకులు ఆదినారాయణ, హరినాథ్, మనోహర్, గంగిరెడ్డి, మల్లికార్జున, రమణ పాల్గొన్నారు.



పండ్ల మొక్కలు నాటి తోటల పెంపకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పదిలో ఉత్తమ మార్కులు సాధిస్తే చేయూత

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించే తూగుండ్రం విద్యార్థులకు ప్రతి సంవత్సరం తోడ్పాటు అందిస్తానని సెల్ కాన్ కంపెనీ ఎండి గురుస్వామి నాయుడు అన్నారు. సెల్ కాన్ మొబైల్ కంపెనీ ఎండి విద్యాభ్యాసం చేసిన గంగాధరనెల్లూరు మండ లం తూగుండ్రం హైస్కూల్లో మంగళవారం 2024-25 లో హైస్కూల్లో టెన్త్ లో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థినులకు జిల్లా టిడిపి కార్యనిర్వా హక కార్యదర్శి కృష్ణమనాయుడు, చిత్తూరు బాలాజీ మొబైల్స్ యాజమాని వెంకటేష్ నాయుడులతో కలిసి సెల్ కాన్ ఎండీ ఫస్ట్ బహుమతి కింద నీలిమ కు రూ.20వేలు, సెకండ్ బహుమతి కింద పూజ, రక్షితలు ఒక్కొక్కరికి రూ. 10వేలు, థర్డ్ బహుమతి కింద హిమ బిందుకు రూ.10వేలు ప్రోత్సాహక నగదు , ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సెల్ కాన్ ఎండి గురుస్వామి నాయుడు మా ట్లా డుతూ తూగుండ్రం హైస్కూల్ స్టేజ్ వద్ద విద్యార్థులు నీడ కోసం షెడ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎం రాజేంద్ర నాయుడు కోరడంతో ఏడాది లోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేంద్ర నాయుడు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ నియాజ్ అలీ, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ బాబు నాయుడు, జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి శాంత కుమార్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవరత్నం, గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షులు రెడ్డి, టీచర్లు, రమణ చంద్రమనాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు కర్ణ, సురేంద్ర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ కాన్ ఎమ్‌డి గురుస్వామి నాయుడు


విద్యార్థులకు బహుమతి అందిస్తున్న సెల్‌కాన్ ఎమ్‌డి గురుస్వామినాయుడు